జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 29 జూన్ 2026 పేజీలు : 8

# జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి



జిల్లాలో జంతు జనన నియంత్రణ ప్రక్రియను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో ఉన్న జంతు జనన నియంత్రణ కేంద్రం, డంపింగ్ యార్డును సహాయ మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి పరిశీలించిన ఆయన, వీధి కుక్కల జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, జంతు సంరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచిం చారు. జంతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన సేవలు అం దించాలని తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత చర్యలను సమీక్షించి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని, పరిసరాల్లో కాలుష్యం ఏర్పడ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆదివాసి బిడ్డనని అలుసుగా చూస్తున్నారు



పదేళ్లు జరగని అభివృద్ధి ప్రశ్నించకుండా

ఎవర్ని సంప్రదించకుండా బ్యానర్లు కడతారా

ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆవేదన

# పిల్లల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మిషన్ వాత్సల్య పథకం కింద రూ.1 కోటి 34 లక్షల 93 వేల వ్యయంతో బాలసదనం భవన నిర్మాణం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు

# ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలి



జిల్లా కలెక్టర్ రాజర్షిషా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష

ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

# గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన





**దండపల్లి,జూన్ 28ప్రజాజ్యోతి :**మంచిర్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం (గూడెం గుట్ట) ఆలయ పునర్నిర్మాణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్లను, పనులు జరపవలసిన స్థలాన్ని, ప్రస్తుత దేవాలయాన్ని, ఆలయ ప్రాంగణాన్ని ఆదివారందేవా దాయ శాఖ చీఫ్ ఇంజనీర్ డాక్టర్ శశిధర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు.

**స్వామివారి దర్శనం – ఆశీర్వచనం**

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ డాక్టర్ శశిధర్ దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, వేద పండితులు, దేవస్థాన అధికారులు ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ గారు, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతాప్, సంతోష్ రెడ్డి గార్లు, దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, జిల్లా అర్జీపిఆర్ఎస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, దండపల్లి మండల ప్రజా ప్రతినిధులు అక్కల వెంకటేశ్వర్లు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పాలిటెక్నిక్‌లో మిగిలిన సీట్ల భర్తీకి జులై 8న స్పాట్ కౌన్సెలింగ్

## కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజేందర్







**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి ఉద్యోగులు, రిటైర్ కార్మికుల ప్రత్యేక కోటా కింద సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి జులై 8, 2026న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజేందర్ తెలిపారు. జూన్ 11న నిర్వహించిన ప్రత్యేక కౌన్సెలింగ్‌లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను ఈ స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు .మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగాల్లో మొత్తం 300 సీట్లు అందుబాటులో ఉండగా, వాటిలో 150 సీట్లను ప్రత్యేకంగా సింగరేణి ఉద్యోగులు, రిటైర్ కార్మికుల వారసులకు కేటాయించినట్లు తెలిపారు. జూన్ 11న నిర్వహించిన ప్రత్యేక కౌన్సెలింగ్ అనంతరం సివిల్ ఇంజనీరింగ్‌లో 22 సీట్లు, కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో 11 సీట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో 7 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 21 సీట్లు, మైనింగ్ ఇంజనీరింగ్‌లో 23 సీట్లు ఖాళీగా మిగిలాయని తెలిపారు. ఈ మిగిలిన సీట్లను జులై 8న నిర్వహించే స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం జులై 7వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కళాశాల వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సింగరేణి ఉద్యోగుల వారసులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అనంతరం ఇతర విద్యార్థుల పిల్లలు తమకు నచ్చిన సీట్లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం లేదా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్, స్టడీ లేదా బోనఫైడ్ సర్టిఫికెట్లు, నివాస ధ్రువీకరణ పత్రం, పదో తరగతి షార్ట్ మెమో లేదా ఇంటర్నెట్ కాపీ, బదిలీ ధ్రువీకరణ పత్రం (టీసీ), పాలిసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, విద్యార్థి మరియు తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ జిరాక్స్, విద్యార్థి తండ్రి విధులు నిర్వహిస్తున్న గని లేదా కార్యాలయం నుంచి సర్వీస్ సర్టిఫికెట్, ఆన్‌లైన్ అప్లికేషన్ ఒరిజినల్ కాపీతో పాటు కళాశాల ఫీజు రూ.20,000 నగదు, 8 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, 10 ఎన్విలాప్ కవర్లు, అన్ని ధ్రువపత్రాల నాలుగు సెట్ల జిరాక్స్ కాపీలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజేందర్ సూచించారు.

## లైన్స్ క్లబ్ సభ్యులు సమాజసేవకు అంకితం కావాలి



**దండేపల్లి,జూన్ 28(ప్రజాజ్యోతి)** లైన్స్ క్లబ్ సభ్యులు సమాజసేవకు అంకితం కావాలని జిల్లా సెకండ్ గవర్నర్ డా. ఉదారి చంద్ర మోహన్ పేర్కొన్నారు.. ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్లో నూతన నూతన కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వీటిని పేదలకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో జక్కు భూమేష్,రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్, కార్యదర్శి కస్తూరి సతీష్, జొన్ చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్, అధ్యక్ష కార్యదర్శులు కొండూ జనార్దన్, గడ్డం రామచందర్, కోశాధికారి కోశాధికారి కళ్లెం రాజన్న, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, అన్నం సత్యనారాయణ పాల్గొన్నారు..

## రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ.

**మందమర్రిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి ఘన ప్రారంభం.**

**0–5 ఏళ్ల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి – మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు.**



**మందమర్రి, జూన్ 28(ప్రజాజ్యోతి):**చిన్నారులను పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడేందుకు చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం మందమర్రి మున్సిపాలిటీలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. మున్సిపాలిటీ పరిధిలోని దీపక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు ప్రారంభించి, 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ టి. రాజలింగు మాట్లాడుతూ, “పట్టణంలోని ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా జీవితాంతం పోలియో వ్యాధి నుంచి రక్షణ కల్పించవచ్చు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అందువల్ల 0 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి” అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దీపక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జాహ్నవి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఇన్‌చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం, మెప్మా సిబ్బంది, రీసోర్స్ పర్సన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ఆరోగ్య సిబ్బందికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# హెచ్ఎం ఒత్తిడితోనే విద్యార్థులు అబద్ధాలు చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులు

**హెచ్ఎం రాథోడ్ రాజుపై చర్యలకు డిమాండ్**

**జన్నారం,జూన్27(ప్రజాజ్యోతి)**విద్యార్థులకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు,ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకోవద్దు, అసత్యాలు పలకవద్దని నేర్పాల్సిన గురువే వారిపై ఒత్తిడి చేసి తోటి ఉపాధ్యాయుడిపై అసత్యపు ఆరోపణలు చేయించిన ఘటన మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. తిమ్మాపూర్ యూపీఎస్సీ పాఠశాలలో శనివారం జరిగిన సంఘటన పూర్తిగా అవాస్తవమని, ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు ఒత్తిడి వల్లే పిల్లలు అబద్ధం చెప్పారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో ఉపాధ్యాయుడు సురేందర్‌పై వచ్చిన 'బ్యాడ్ టచ్' ఆరోపణలను తల్లిదండ్రులు తీవ్రంగా ఖండించారు.పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత అసలు విషయం తెలిసింది. హెచ్ఎం రాథోడ్ రాజు విలేకరులు వస్తారు, సురేందర్ సార్ బ్యాడ్ టచ్ చేస్తున్నాడు అని చెప్పండి అని పిల్లలపై ఒత్తిడి చేశారు. దీంతో పిల్లలు భయపడి అబద్ధం చెప్పారని తల్లిదండ్రులు జునుగురి తిరుపతి,జాడి పద్మ, బోర్లకుంట పద్మ



తెలిపారు. హెచ్ఎం చర్యల వల్ల మా కుటుంబం మానసికంగా కుంగిపోయింది. పిల్లలు స్కూల్‌కి వెళ్లడానికి భయపడుతున్నారు. స్కూల్‌లో ఏదైనా ఉంటే పై అధికారులకు చెప్పాలి.ఇలా పిల్లలను వాడుకోవడం నేరం. హెచ్ఎం రాథోడ్ రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు సురేందర్ కూడా ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజు పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి





**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో జంతు జనన నియంత్రణ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో ఉన్న జంతు జనన నియంత్రణ కేంద్రం, డంపింగ్ యార్డును సహాయ మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి పరిశీలించిన ఆయన, వీధి కుక్కల జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, జంతు సంరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జంతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత చర్యలను సమీక్షించి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని, పరిసరాల్లో కాలుష్యం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం సోమగూడెం, లంబాడితండా–కె గ్రామపంచాయతీలలో తహసీల్దార్ సునీల్, ఎంపీఓ సఫ్దర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి అభివృద్ధి పనులను పరిశీలించారు. 0--5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని, ఏ చిన్నారి మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనం, గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పల్లె ప్రకృతి వనాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని తెలిపారు. సోమగూడెం గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్–2026)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించి అర్హులైన



ప్రతి ఓటరుకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా ధృవీకరిస్తూ పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులతో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, సిబ్బంది, వైద్య సేవల వివరాలను వైద్యాధికారి లక్ష్మణ్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణకు మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం ప్రతిపాదనలు, భువన్ క్యాప్చర్ ప్రక్రియలను పరిశీలించారు. భీమారం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై బూత్ స్థాయి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణను సమర్థవంతంగా నిర్వహించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశం**



**ఆసిఫాబాద్, జూన్ 28 ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కాగజ్‌నగర్ మున్సిపాలిటీ 1వ వార్డులో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, వాలంటీర్లు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం అందజేసి, బీఎల్‌వో యాప్‌లో నమోదు చేయాలని, తిరిగి నింపిన ఫారాలను సేకరించి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మరణించిన వారు, గ్రామం విడిచి వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ ఎపిక్ కార్డులు కలిగిన ఓటర్ల వివరాలను పరిశీలించి జాబితా నుంచి తొలగించే ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, వీఓఏలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, కుల పెద్దలు, చదువుకున్న యువత వాలంటీర్లుగా సహకరించి ప్రత్యేక సమగ్ర సవరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌కు మంచిర్యాల జిల్లాకు చెందినా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రంగారెడ్డి రూరల్ ఇంచార్జ్ రఘునాథ్ వెరబెల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మర్యాదపూర్వకంగా నితిన్ నబిన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పాల్గొన్నారు. బీజేపీ బలోపేతం, పార్టీ విస్తరణకు సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు .

# దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంతవసరం

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు .చిన్నారులను పోలియో వ్యాధి బారిన పడకుండా రక్షించేందుకు చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమన్నారు. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా



ప్రభుత్వ వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. “చిన్నారుల ఆరోగ్యమే మన భవిష్యత్తుకు పునాది. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందితేనే పోలియో వ్యాధిని పూర్తిగా దూరం చేయగలం. ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి” అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

### 76,367 మంది చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం

### 459 కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న మొత్తం 76,367 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో 459 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమం నిర్వహణ కోసం 1,836 మంది వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సేవలందించగా, 70 వాహనాలను వినియోగించారు. ప్రత్యేకంగా ఈసారి తొలిసారిగా ప్రతి సూపర్వైజర్, వైద్యాధికారి తమ పరిధిలోని పల్స్ పోలియో వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం జరిగింది. జిల్లా స్థాయిలో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు రాష్ట్ర పర్యవేక్షకుడు శ్రవణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ అరుణశ్రీ, జిల్లా పల్స్ పోలియో జిల్లా బృంద సభ్యులు కాకిరాల వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్. పద్మ, అఖిల్ పాషా, జిల్లా మాస్ మీడియా విభాగం అధికారులు బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, సిహెచ్‌వో శ్రీ నాందేవ్, పుట్ట సత్తయ్య, శ్రీనివాస్, డీపీఓ ప్రశాంతి, వైద్యులు, వైద్య సిబ్బంది కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మంచిర్యాల



జిల్లాలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పురపాలక మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ శ్రీమతి రమ్య, స్థానిక కార్పొరేటర్లు, మంచిర్యాల పురపాలక వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్, డాక్టర్ అశోక్, డాక్టర్ సతీష్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీఓ ప్రశాంతి, డీపిహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, సిహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, అల్లాడి శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈరోజు ఆసుపత్రిలో ప్రసవమైన చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న 76,367 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్య సేవలు అందించడంలో అధికారులు ముందుండాలని సూచించారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి, జిల్లా వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, మందుల నిల్వ గిడ్డంగులు, క్రిటికల్ కేర్ ఆసుపత్రులు తదితర వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# వాంకిడిలో నేడు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత



**వాంకిడి, జూన్ 28 ప్రజా జ్యోతి** వాంకిడి మండలంలో సోమ వారం (జూన్ 29) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. రవీందర్ తెలిపారు. కొత్త 33 కేవీ ఇంటర్‌లింక్ పనులతో పాటు స్థానిక ఫీడర్ల డైవర్షన్ పనులు సబ్‌స్టేషన్‌లో చేపట్టనున్నందున ఈ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.విద్యుత్‌కు సంబంధించిన నీటి నిల్వలు, మోటార్లు, ఇతర అవసరమైన పనులను ఉదయం 10 గంటలలోపు పూర్తి చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యేలా ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# బెంగుళూరులో అఖిల భారత ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) 316వ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశం






**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** అఖిల భారత ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) 316వ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశం రెండవరోజు ఆదివారం కూడా కొనసాగింది . బెంగుళూరులో నిర్వహించబడింది. ఈ సమావేశానికి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ తరఫున పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, డా.ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలు, కార్మిక సంక్షేమ అంశాలు, ట్రేడ్ యూనియన్ల బలోపేతం, కార్మిక హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే కార్మిక వర్గ ప్రయోజనాలకు సంబంధించిన పలు నిర్ణయాలపై కూడా సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది.

## సింగరేణి ఐరన్ పైపుల అక్రమ రవాణా కేసును ఛేదించిన పోలీసులు

**సివిల్ సూపర్వైజర్, స్క్రాప్ వ్యాపారి సహా ఆరుగురు అరెస్ట్**

**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణికి చెందిన సుమారు రూ.4.40 లక్షల విలువైన ఐరన్ పైపుల అక్రమ రవాణా కేసును రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో సింగరేణి సివిల్ సూపర్వైజర్, స్క్రాప్ వ్యాపారి సహా మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 25వ తేదీన సింగరేణి సివిల్ కార్యాలయానికి చెందిన సుమారు రూ.4,40,000 విలువైన 110 ఐరన్ పైపులను ఎలాంటి అనుమతులు లేకుండా వాహనంలో లోడ్ చేసి తరలిస్తున్నారనే సమాచారంతో జెట్టి నాగమల్లేశ్వరరావు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సింగరేణి సివిల్ సూపర్వైజర్ గంగళ్ల సందీప్ తనకు పరిచయం ఉన్న స్క్రాప్ వ్యాపారులతో కుమ్మక్కై, ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ఐరన్ పైపులను వాహనంలో లోడ్ చేసి ఎవరికీ అనుమానం రాకుండా అక్రమంగా తరలించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా ఐరన్ పైపులతో పాటు వాటిని తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గంగళ్ల సందీప్ (సింగరేణి సివిల్ సూపర్వైజర్, శ్రీరాంపూర్), ముప్పు రాజు (ప్రైవేట్ సివిల్ కార్యాలయ ఉద్యోగి, నస్పూర్), మహమ్మద్ హకీమ్ (డీసీఎం వాహన డ్రైవర్, మంచిర్యాల), తూర్పటి జంపయ్య (నస్పూర్), చింతల సమ్మయ్య (శ్రీరాంపూర్ గ్రామం), బతిని నరేష్ గౌడ్ (స్క్రాప్ వ్యాపారి, మంచిర్యాల)లను అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తు అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించిందని, అనంతరం వారిని జైలుకు తరలించినట్లు శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద మహిళ రేకుల షెడ్డు కూల్చివేసిన అధికారులు.

**దళిత మహిళనని కూల్చివేశారని ఆవేదన..**



**జన్నారం,జూన్28 (ప్రజాజ్యోతి)** తను నిరుపేద దళిత మహిళ కావడంతోనే తన రేకుల షెడ్డును అధికారులు అక్రమంగా తొలగించారంటూ పోసవ్వ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. దస్తురాబాద్ మండలం బుత్కూర్ గ్రామానికి చెందిన దుర్గం పోసవ్వ అనే ఎస్సీ మహిళ భర్త మృతి చెందడంతో బతుకుదెరువు కోసం జన్నారం మండల కేంద్రంలోని అయ్యప్ప గుడి ఆవరణలో రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తోంది.15 ఏళ్ల క్రితం జన్నారానికి వచ్చి గుడి ఆవరణలో రేకుల షెడ్డు వేసుకుంది. పాత షెడ్డు శిథిలమవడంతో ఆరు నెలల క్రితం నాలుగు లక్షల రూపాయలు అప్పు చేసి నూతనంగా రేకుల షెడ్డు నిర్మించుకుంది. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేయగా, కుమారుడితో కలిసి కూలీ పని చేసుకుంటూ జీవిస్తోంది.ఈ క్రమంలో శనివారం ఉదయం స్థానిక పోలీసుల సహకారంతో రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు జేసిబితో వచ్చి, షెడ్డులోని సామాను గ్రామపంచాయతీకి తరలించి, షెడ్డును పూర్తిగా కూల్చివేశారు. పక్కింటి వారు ఫోన్ చేసి చెప్పడంతో వచ్చి చూశాను. షెడ్డు మొత్తం కూల్చేశారు. నేను ఎస్సీ మహిళను కావడం వల్లనే ఇలా చేశారు"బి అని పోసవ్వ ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు వెంటనే స్పందించి తనకు నూతనంగా ఇల్లు నిర్మించి ఆదుకోవాలని ఆమె వేడుకున్నారు.

# భారతదేశ విముక్తికి మార్క్సిజమే అజేయం

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో సీపీఐ నేతల పిలుపు






**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ విముక్తి కమ్యూనిస్టు సిద్ధాంతం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని జయించడం ఎవరి తరమూ కాదని అన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవినీతి రహిత సమాజమే తమ లక్ష్యమని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. మతపరమైన ఎజెండాతో ముందుకు సాగుతూ పేద, బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తూ ఓట్లు పొందుతున్నారని ఆరోపించారు. అలాగే ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కాంగ్రెస్ పార్టీ ద్వారా సాధ్యం కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారే స్వార్థపూరిత నాయకత్వం కాంగ్రెస్‌లో ఉందని వ్యాఖ్యానించారు. కుల, మత, అవకాశవాద రాజకీయాలకు చెక్ పెట్టాలంటే వర్గ దృక్పథంతో ముందుకు సాగే కమ్యూనిస్టు సిద్ధాంతమే మార్గమని తెలిపారు. మార్క్స్ సిద్ధాంతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సామాజిక మార్పులకు దోహదపడిందని, సమాజంలో అసమానతలు ఉన్నంత వరకు దోపిడి వ్యవస్థ కొనసాగుతుందని అన్నారు. ఉన్నవాడు ఎందుకు ఉన్నవాడయ్యాడు, లేనివాడు ఎందుకు వెనుకబడిపోయాడనే అంశాలను కమ్యూనిస్టు సిద్ధాంతం పరిశీలిస్తుందని అని అన్నారు. సమ సమాజ నిర్మాణానికి రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మార్పులు అవసరమని, వాటిని కమ్యూనిస్టు సిద్ధాంతం ద్వారానే సాధించవచ్చని తెలిపారు. దేశ విముక్తి కోసం కమ్యూనిస్టు భావజాలాన్ని కాపాడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, నిర్మల్ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ నాయక్, ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి బద్రి సాయి కుమార్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**మిషన్ వాత్సల్య పథకం కింద రూ.1 కోటి 34 లక్షల 93 వేల వ్యయంతో బాలసదనం భవన నిర్మాణం**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** అనాధలు, నిరుపేదలు, సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఆశ్రయం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. పిల్లలకు ఎల్లప్పుడూ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా బాలసదనం ఎంతో ఉపయోగపడుతుందని అ న్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాలసదనం భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బాలసదనంలో పిల్లలకు అవసరమైన వసతి, భోజనం, ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించడం జరిగిందని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద రూ.1 కోటి 34 లక్షల 93 వేల వ్యయంతో బాలసదనం భవన నిర్మాణం చేపట్టి అతి తక్కువ సమయంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. బాలసదనంలో 60 మంది పిల్లలకు అవసరమైన సౌకర్యాలు, ఫర్నిచర్, వసతి గదులు, మూత్రశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా వాచ్‌మెన్, వంట మనిషి, ఇతర సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. బాలసదనంలో వసతి పొందుతున్న అర్హత కలిగిన బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు పంపించి విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాల బాధితులు, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, అనాథలు, నిరాశ్రయులు, సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు సురక్షిత ఆశ్రయం కల్పించడం జరుగుతుందని చెప్పారు. పిల్లలకు సంరక్షణ, విద్య, వైద్య సేవలు, కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ అనాధలు, నిరుపేద పిల్లల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో బాలసదనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లలకు ఎల్లప్పుడూ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వారి పోషణ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. బాలికలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, బాలసదనం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం అందరి సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి అధికారులు, బాలసదనం నిర్వాహకులు, సంబంధిత అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరాల తల్లి.. భక్తుల పాలిట కల్పవల్లి

## చెన్నూరు మధునపు పోచమ్మ తల్లి మహిమలు.. కోరికలు తీర్చే ఆధ్యాత్మిక నిలయం

**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు పట్టణ మున్సిపల్ పరిధిలో వెలసిన మధునపు పోచమ్మ తల్లి ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. కోరికలు కోరుకుంటే నెరవేరుస్తుందని, కష్టకాలంలో అండగా నిలుస్తుందని, కుటుంబాలకు రక్షణగా ఉంటుందని భక్తులు అపారమైన విశ్వాసంతో కొలిచే ఈ అమ్మవారి ఆలయం నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటోంది.




**రాష్ట్రాల సరిహద్దులు దాటి వచ్చే భక్తులు...**

మధునపు పోచమ్మ తల్లి మహిమలు, అమ్మవారి కరుణ గురించి తెలిసిన భక్తులు కేవలం చెన్నూరు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. అలాగే తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి, ఆంధ్రప్రదేశ్ నుంచి సైతం భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుంటుంటారు. “మా కుటుంబాలకు అండగా ఉండాలి.. ఆరోగ్యంగా ఉండాలి.. పిల్లలు చదువుల్లో రాణించాలి.. ఉద్యోగాలు రావాలి.. వ్యాపారాలు అభివృద్ధి చెందాలి..” అంటూ అమ్మవారి ముందు భక్తులు తమ మనసులోని కోరికలను వేడుకుంటుంటారు. ఆదివారం, మంగళవారం, గురువారం ఆలయం సందడే సందడి. ప్రతి వారంలో ముఖ్యంగా ఆదివారం, మంగళవారం, గురువారం రోజుల్లో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోతుంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరుతుంటారు. ముఖ్యంగా ఆదివారం అయితే తెల్లవారుజాము నుంచే భక్తుల రాక ప్రారంభమై రాత్రి వరకు కొనసాగుతుంది. క్యూ లైన్లలో నిలబడి అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులు భక్తిశ్రద్ధలతో తల్లి సన్నిధిలో పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి, పసుపు కుంకుమలు సమర్పిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతుంటారు.

**బోనాలు.. పట్నాలు.. మొక్కుల పరంపర......**

అమ్మవారికి మొక్కుకున్న కోరికలు నెరవేరితే భక్తులు బోనాలు సమర్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. తలపై బోనాలు ఎత్తుకుని మహిళలు, కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకుంటారు. కొంతమంది “పట్నాలు వేస్తాం” అని మొక్కుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మరోవైపు తరతరాలుగా వస్తున్న సంప్రదాయంలో భాగంగా మేకలు, కోళ్ల బలులు కూడా భక్తులు సమర్పిస్తుంటారు.డప్పుల మోతల మధ్య భక్తి పారవశ్యం పొందుతారు ...స్థానిక ప్రజలు అమ్మవారిని కుటుంబ సభ్యురాలిగా భావిస్తూ ప్రత్యేక భక్తిని చాటుకుంటారు. ఇళ్ల నుంచి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి డప్పుల మోతల మధ్య బోనాలు నెత్తిన పెట్టుకుని, చేతుల్లో వేపమండలను పట్టుకుని భక్తి పారవశ్యంలో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకోవడం ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఆ సమయంలో “జై పోచమ్మ తల్లి” అంటూ వినిపించే నినాదాలు ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేస్తాయి.

**కుటుంబాలతో వచ్చి ఆధ్యాత్మిక ఆనందం.....**

దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆలయ పరిసరాల్లోనే వంటలు చేసుకుని ఆనందంగా గడుపుతుంటారు. దర్శనం అనంతరం బంధుమిత్రులతో కలిసి భోజనాలు చేసి ఆధ్యాత్మిక అనుభూతిని ఆస్వాదిస్తూ తిరుగు ప్రయాణం అవుతుంటారు. మైసమ్మ, చిన్న పోచమ్మ దర్శనాలు కూడా ప్రత్యేకమే. మధునపు పోచమ్మ తల్లి ఆలయానికి వచ్చిన భక్తులు అక్కడే ఉన్న మైసమ్మ తల్లిని కూడా దర్శించుకుంటారు. అదేవిధంగా కొంత దూరంలో ఉన్న చిన్న పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఎండోమెంట్ పరిధిలోకి చేరిన ఆలయం. కొన్నేళ్ల క్రితం ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి చేరింది. అప్పటి నుంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, క్యూ లైన్లు, భద్రత, పరిశుభ్రతతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ ఆలయ నిర్వహణలో చర్యలు తీసుకుంటున్నారు.

**భక్తి.. విశ్వాసం.. ఆధ్యాత్మిక శక్తికి నిలువెత్తు నిదర్శనం.....**

కేవలం ఒక ఆలయంగా కాకుండా భక్తుల విశ్వాసానికి ప్రతిరూపంగా, కుటుంబాలకు ఆధ్యాత్మిక ధైర్యాన్ని ఇచ్చే దైవక్షేత్రంగా చెన్నూరు మధునపు పోచమ్మ తల్లి నిలుస్తోంది. నిత్యం వేలాది మంది భక్తుల రాకతో ఈ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటూ భక్తుల పాలిట వరప్రదాయినిగా వెలుగొందుతోంది.

# పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి**



**ఖానాపూర్ జోన్ 28( ప్రజా జ్యోతి )**పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి విడతలో మళ్లీ చుక్కలు వేయించడం ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలో ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పోలియో రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా ప్రతి ఇంటికి అవగాహన కల్పించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని, ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందనున్న ఎస్ఓటు జి ఎం.ఎన్ . సత్యనారాయణకు ఘన సన్మానం..

**ఐఎన్టీయూసీ నాయకుల శుభాకాంక్షలు**

**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్వో టు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందనున్న నల్లగుంట సత్యనారాయణకు ఐఎన్టీయూసీ నాయకులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. బంగ్లాస్ ఏరియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను సత్కరించి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ, నల్లగుంట సత్యనారాయణ సింగరేణిలో ఉన్నత విలువలు, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన అధికారిగా విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా కూడా గుర్తింపు పొందిన ఆయన శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే-6 గని మేనేజర్‌గా, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్‌గా, బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పని చేస్తూ పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ప్రస్తుతం బెంగళూరులో జరుగుతున్న ఐఎన్టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొంటున్న కారణంగా



కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, అయితే ఆయన తరఫున కూడా నల్లగుంట సత్యనారాయణకు హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జెట్టి శంకర్ రావు తెలిపారు. సుదీర్ఘ కాలం సింగరేణిలో సేవలందిస్తూ సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సకాలంలో సాధించడంలో ఆయన ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్మికులు, యూనియన్ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు గరిగ స్వామి, పి. తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టరీత్యా నేరం.ఎస్.ఐ ఉదయ్ కిరణ్



జన్నారం,జూన్28(ప్రజాజ్యోతి)బహిరంగ మద్యం సేవిస్తే చట్టరీత్యా నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఉదయ్ కిరణ్ హెచ్చరించారు. జన్నారం మండల కేంద్రంలో ఆదివారం రోజున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యల వల్ల త్వరగా శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉన్నందున పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేసి తీరుతుంది మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఖానాపూర్ బొడ్డోనికుంటకు**

**1 కోటి 21 లక్షలచే మంత్రి జూపల్లి,ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ల శంకుస్థాపన**



ఖానాపూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి ) ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం మండల లచ్చన్న ఎల్లాపూర్ సారంగాపూర్ వరకు రోడ్డు విస్తరణకు 14 కోట్లతో దస్తురాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కు చెందిన బుడ్డోని కుంట అభివృద్ధి లో భాగంగా సుందరీకరణ చేసేందుకు 2కోటి 20ఒక్క లక్షల చే పనులను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శనివారం రాత్రి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ గెడం నగేష్ అదనపు కలెక్టర్ కిషోర్కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గం తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ వైస్ చైర్మన్ మాజీ ద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక కౌన్సిలర్లు రాజుర సత్యం నిమ్మల రమేష్ బొప్పారపు సత్యవతి ఎమ్మార్వో సుజాత రెడ్డి ఎంపీడీవో రాథోడ్ రాధా కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ దొనకని దయానంద్ జంగిలి శంకర్ గౌరె గంగాధర్ జమాల్ కురిసి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# 40 ఏళ్లు పనిచేసినా... 30 ఏళ్లు పనిచేసినా ఒకే పెన్షన్......!

### కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌లో సుదీర్ఘ సేవ చేసిన కార్మికులకు అన్యాయం జరుగుతున్నది

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** బొగ్గు పరిశ్రమ దేశ పారిశ్రామిక అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న రంగాల్లో ఒకటి. దేశ విద్యుత్ ఉత్పత్తిలో ఇప్పటికీ అధిక భాగం బొగ్గుపైనే ఆధారపడి ఉంది. భూమి లోతుల్లో ప్రాణాలకు తెగించి బొగ్గును వెలికి తీసే గని కార్మికుల శ్రమ, త్యాగం, అంకితభావం వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతోందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ అ న్నారు. గని కార్మికులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు 1998 ఏప్రిల్ నుంచి కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం నెలవారీ పెన్షన్ను "పెన్షనబుల్ సర్వీస్/30 ఐ 25% (సరాసరి బేసిక్ ం విడిఏ)" సూత్రం ప్రకారం లెక్కిస్తున్నారని తెలిపారు .అయితే ఈ పథకంలో ఉన్న ఒక కీలక నిబంధన వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. పెన్షన్ గణనలో గరిష్ఠంగా 30 సంవత్సరాల అర్హత సేవ మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం వల్ల, 35, 38 లేదా 40 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగులకు అదనపు సేవకు ఎలాంటి ప్రయోజనం లభించడం లేదన్నారు. ఫలితంగా 30 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగికి, 40 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగికి దాదాపు ఒకే స్థాయి పెన్షన్ లభిస్తోందని తెలిపారు. ఇది కేవలం లెక్కల సమస్య మాత్రమే కాకుండా, శ్రమకు, అనుభవానికి, అంకితభావానికి ఇచ్చే విలువకు సంబంధించిన అంశమని అన్నారు. ఒక ఉద్యోగి అదనంగా పదేళ్లు పనిచేయాలంటే మరింత శారీరక శ్రమ, ఆరోగ్య ప్రమాదం, మానసిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. గనుల్లో పని చేసే ప్రతి సంవత్సరం విలువైనదేనని, అలాంటి అదనపు సేవకు పెన్షన్‌లో గుర్తింపు లేకపోవడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. సింగరేణి, కోల్ ఇండియా అనుబంధ సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు 35 నుంచి 40 సంవత్సరాల వరకు సేవలందించారని, వీరే సంస్థలకు అనుభవం, ఉత్పాదకత, స్థిరత్వాన్ని అందించారని చెప్పారు. ప్రమాదకర పరిస్థితుల్లో సంస్థలను నిలబెట్టిన ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో అదనపు సేవకు గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. ఉదాహరణకు ఒకే వేతనంతో పనిచేసే ఇద్దరు ఉద్యోగుల్లో ఒకరు 30 సంవ త్సరాలు, మరొకరు 40 సంవత్సరాలు సేవలందించినా, ప్రస్తుత నిబంధనల ప్రకారం ఇద్దరికీ దాదాపు సమాన పెన్షన్ రావడం అన్యాయమని అన్నారు. అదనంగా చేసిన పదేళ్ల సేవకు విలువ సున్నా అన్న భావన కలుగుతోందన్నారు. ఈ విధానం యువ ఉద్యోగులకు కూడా తప్పుడు సంకేతాలు ఇస్తోందని, "ఎంత ఎక్కువ పనిచేసినా అదనపు ప్రయోజనం ఉండదు" అనే భావన ఉద్యోగుల్లో నిబద్ధతను దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. గని ఉద్యోగం సాధారణ కార్యాలయ ఉద్యోగం కాదని, భూమి అడుగున అధిక ఉష్ణోగ్రతలు, ధూళి, వాయు కాలుష్యం, ప్రమాదాల మధ్య పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఊపిరితిత్తుల వ్యాధులు, వెన్నునొప్పులు, కీళ్ల సమస్యలు, వినికిడి లోపాలు వంటి ఆరోగ్య సమస్యలు గని కార్మికుల్లో అధికంగా కనిపిస్తాయని, అందువల్ల అదనపు సేవ చేసిన ప్రతి సంవత్సరం ప్రత్యేక గుర్తింపుకు అర్హమన్నారు. అంతర్జాతీయంగా కూడా సుదీర్ఘ సేవ చేసిన ఉద్యోగులకు అదనపు పెన్షన్ ప్రయోజనాలు కల్పించే విధానాలు ఉన్నాయని పేర్కొన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌లో కొనసాగుతున్న 30 సంవత్సరాల పరిమితిని కాలానుగుణంగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు కలిసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని కోరారు. 30 సంవత్సరాల పరిమితిని తొలగించడం లేదా 30 సంవత్సరాల తర్వాత ప్రతి అదనపు సేవా సంవత్సరానికి అదనపు పెన్షన్ శాతం కల్పించే ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని సూచించారు. కార్మిక సంక్షేమం అంటే కేవలం ఉద్యోగంలో ఉన్నప్పుడు వేతనం ఇవ్వడం మాత్రమే కాదని, జీవితాంతం చేసిన సేవకు తగిన గౌరవం ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని ఆళవందార్ వేణు మాధవ్ స్పష్టం చేశారు.

## మంచిర్యాలలో అంకం రాహుల్ కుటుంబానికి న్యాయం చేయాలని బీసీ సంఘాల నిరసన



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి అంకం రాహుల్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీసీ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మంచిర్యాల జిల్లా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, పద్మశాలి సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ హైదరాబాదులోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న అంకం రాహుల్ మృతి అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా సింగరాయకొండ ప్రాంతంలో ఒక పాడుబడిన బావిలో రాహుల్ మృతదేహం లభించడం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని అన్నారు. రాహుల్ మరణించి దాదాపు 27 రోజులు గడుస్తున్నా కేసు దర్యాప్తులో ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది హత్యా, ఆత్మహత్యా అనే అంశంపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు, పోలీసు శాఖలు సరైన రీతిలో స్పందించడం లేదని విమర్శించారు. నిందితులను గుర్తించి చట్ట ప్రకారం శిక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సామాన్య పద్మశాలి కుటుంబానికి చెందిన అంకం రాహుల్ మృతి విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బీసీ సంఘాల నాయకులు జి. లక్ష్మణ్, జి. శ్రీనివాస్, ఏ. రాజేశం, భీమ్ సేన్, సిహెచ్. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో డివిజన్‌లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** నాలుగో డివిజన్ మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. నస్పూర్ పీహెచ్‌సీ, నస్పూర్ సబ్ సెంటర్ పరిధిలోని బాలాజీ స్కూల్ లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పోలి యో నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలి. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. పిల్లల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి బలమైన పునాది. పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ ప్రణీత, ఏఎన్ఎం త్రివేణి, అంగన్వాడీ టీచర్ సుమలత, ఆశా వర్కర్ స్వర్ణలతతో పాటు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకలికి అండగా ప్రజాసేవ.. స్వామి రావు వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు అన్నదానం.



**మందమర్రి, జూన్ 28 ( ప్రజాజ్యోతి ):** కీ.శే. కంజర్ల స్వామి రావు వర్ధంతి సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో నిరుపేదలకు ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంజర్ల స్వామి రావు కుటుంబ సభ్యులు వారి కుమారుడి చేతుల మీదుగా నిరుపేదలకు ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవా మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించి పేదలకు ఆహార పంపిణీ చేయడం ద్వారా మానవతా సేవ చేయవచ్చని తెలిపారు. సమాజంలో ఆకలితో ఎవరూ బాధపడకుండా ఉండేలా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సహకరించిన కంజర్ల స్వామి రావు కుటుంబ సభ్యులకు సొసైటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నంది పాట రాజు కుమార్, మహమ్మద్ జావిద్ పాషా, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యాపల్ నివాస ప్రాంతాన్ని ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలి

**- స్థానికుల డిమాండ్.**



**మందమర్రి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని యాపల్ నివాస ప్రాంతాన్ని సింగరేణి కంపెనీ పరిధి నుంచి ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గత 50 ఏళ్లుగా ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులు, ఇతర ప్రజలు నివాసం ఉంటున్నప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత నివాస హక్కులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థ ఇతర ప్రాంతాల్లోని నివాస స్థలాలను ప్రభుత్వానికి బదిలీ చేసినప్పటికీ, మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 22 వార్డుల్లోని యాపల్ ప్రాంతాన్ని మాత్రం బదిలీ చేయలేదని పేర్కొన్నారు. అయితే ఈ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా మున్సిపల్ పన్నులు చెల్లిస్తూ, మున్సిపాలిటీ కల్పించిన పలు మౌలిక సదుపాయాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని యాపల్ ప్రాంతాన్ని ప్రభుత్వ పరిధిలోకి తీసుకువస్తే ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు స్థానికులకు శాశ్వత నివాస హక్కులు లభిస్తాయని స్థానికులు కోరుతున్నారు.

## రాజ్యాధికార సమరభేరి” విజయవంతానికి పిలుపు

**హలో బీసీ, చలో భువనగిరి పోస్టర్ ఆవిష్కరణ**



**మంచిర్యాల, 28, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జులై 5వ తేదీన భువనగిరిలో నిర్వహించనున్న “రాజ్యాధికార సమరభేరి” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల నాయకులు బూర రవీందర్ ఆధ్వర్యంలో షిర్కే సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో జిల్లా నాయకులు మహేష్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రాంత వాసులకు ఆహ్వాన పత్రికలను అందజేసి, వారి ఆధ్వర్యంలో “హలో బీసీ -- చలో భువనగిరి” పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతపురం మహేష్ వర్మ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. ఆత్మగౌరవంతో అధికారం సాధించి, జనాభా దామాషా ప్రకారం ప్రతి వర్గానికి వారి వాటా అందించి సామాజిక తెలంగాణ నిర్మాణమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని అన్నారు. జులై 5న భువనగిరిలో జరగనున్న రాజ్యాధికార సమరభేరి సభకు బహుజనులంతా భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పడాల శివతేజతో పాటు సింగరేణి ప్రాంత వాసులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి బిడ్డనని అలుసుగా చూస్తున్నారు

### పదేళ్లు జరగని అభివృద్ధి ప్రశ్నించకుండా

### ఎవర్ని సంప్రదించకుండా బ్యానర్లు కడతారా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆవేదన



**ఖానాపూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లో తనను గెలిపించినప్పటి నుండి నేటి వరకు అభివృద్ధి చేస్తానని దానికి కట్టుబడి ఉన్నానని అయితే తాను ఆదివాసి బిడ్డను అయినందున అలుసుగా చూసి తమను ఏమాత్రం పట్టించుకోకుండా తనను సంప్రదించకుండా అడక్కుండా ఖానాపూర్ పట్టణ రోడ్డు వైడనింగ్ అభివృద్ధి జరగడం లేదని బ్యానర్లు సృష్టించడం దురదృష్టకరమని ఎమ్మెల్యే బొజ్జు పటేల్,మంత్రి జూపల్లి సమక్షంలో ఆవేదన చెందారు గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని ప్రశ్నించకుండా నేరుగా బ్యానర్లు ఏర్పాటు చేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా తానున్నాను ఎంపీ ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు ఉన్నప్పటికీని ఎవరిని సంప్రదించకుండా తనను అభాసుపాలు చేయడానికి కొన్ని వర్గాలు పనికట్టుకొని చేస్తున్న చర్యలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు ఏదైనా పని జరగాలంటే స్థానికతతో పాటు జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్, ఎంపీ,ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేసి అనంతరం కాకుంటే ఇలా చేయడం సభబెనని కానీ పని కట్టుకొని ప్రజా ప్రతినిధులను అధికారులను పట్టించుకోకుండా బ్యానర్లు ఏర్పాటు చేయడం తప్పని స్పష్టం చేశారు అయినా పట్టణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి స్థానికులు సహకరించాలి తప్ప ఇలా సమస్యలను తప్పుదో పట్టించి అభివృద్ధి నిరోధకులు కారాదని హితవ్ పలికారు ఎవరు ఏమి చేసినా ఎన్ని చేసినా తను అభివృద్ధికి మాత్రం కట్టుబడి ఉన్నానని పక్క ఖానాపూర్ పట్టణాన్ని అభివృద్ధి చేసి తీరుతానని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. మంత్రి జూపల్లి ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాల రాత్రి అయినందున శనివారం అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి ఖానాపూర్ సిఐ సత్యనారాయణ తో పాటు ఖానాపూర్ సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లు భారీ స్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు రాత్రి 9:30 ప్రాంతంలో కార్యక్రమం ముగియడంతో పోలీసు అధికారులతో పాటు రెవెన్యూ ఇతర అధికారులు ఊపిరి పీల్చుకున్నారు

## ఓటర్లకు అవగాహన కల్పించండి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ



**ఆసిఫాబాద్, జూన్ 28 ప్రజా జ్యోతి** బూత్ నెంబర్ 296 వద్ద కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురుసులే నారాయణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు శనివారం సందర్శించారు. ఓటర్లకు అవగాహన కల్పించి, ఫారాలను తప్పులు లేకుండా నింపేలా చర్యలు తీసుకోవాలని బీఎల్ఏ, బీఎల్వోలకు విజ్ఞప్తి చేశారు. ఓటర్ల సవరణలో మండల అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, శివాజీ, ఉప సర్పంచ్ జీవన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఓటర్లందరూ జాబితా లో తమ వివరాలు సరిచూసుకోవాలని నారాయణ సూచించారు.

## మైనారిటీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది

**సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి**

**పేదవారికి రేవంతన్న సహారా పథకం కింద ముస్లిం మైనార్టీ ఫైనాన్షియల్ మోపెడ్ వాహ నాల పంపిణీ**




**సిరికొండ, జూన్ 28, (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి పేర్కొన్నారు. ఆదివారం సిరికొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథ కాలలో భాగంగా ముస్లిం మైనార్టీ యువకులకు స్వయం ఉపాధి కోసం మైనార్టీ ఫైనాన్షి యల్ కార్పొరేషన్ నుంచి మంజూరయిన మోపెడ్ వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సిరికొండ గ్రామానికి చెందిన షేక్ అఫ్సర్ కు 100% పూర్తి సబ్సిడీతో కూడుకున్న ఒక లక్ష ఖా మోపిడి వాహ నాన్ని సిరికొండ మండల మై నార్టీ చైర్మన్ రంజాన్ ఆధ్వ ర్యం లో సర్పంచ్ బొడ్డు దత్తా త్రి లబ్ధిదారులకు అందజేశా రు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ముస్లిం మై నార్టీల సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, వంద శాతం సబ్సి డీతో వాహనాలు, స్వయం ఉపాధి కోసం మహిళలకు కుట్టు మిషన్లు, 50 వేల రూపాయల రుణాలను కూడా అందజేస్తుందని అన్నారు. సిరికొండలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీకి ఎంతో కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, ఉప సర్పంచ్ తోకల రాజు, మాజీ అధ్యక్షుడు ఇమామ్, డిసిసి జనరల్ సెక్రటరీ ఇమామ్ నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పా ల్గొన్నారు.

# ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

### మంచిర్యాలలో 53.90 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**మంచిర్యాల, 28, జూన్ (ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం చేయూత అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని ఆయన అన్నారు.మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ మండలాలకు చెందిన 111 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.53 లక్షల 90 వేల 800 విలువైన సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటివరకు రాష్ట్రంలోనే మంచిర్యాల నియోజక వర్గానికి 2,911 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పించడంలో సీఎం సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, జిల్లా ఆత్మ చైర్మన్ సింగతి మురళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు సద్వినియోగం చేసుకోవాలి

**రాయిగూడ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు**



**సిరికొండ, జూన్ 28, (ప్రజా జ్యోతి)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు ఒకవరం లాంటిదని దానిని సద్వినియోగం చేసుకోవాలని రాయి కూడా సర్పంచ్ పెందూరుల క్ష్మణరావు అన్నారు.సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు అధ్యక్షుతన ఆదివారం జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభ లో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభి వృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం అమలు తీరును ప్రజలకు వివరించారు. 2025- 20 26 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించిందని, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించేని ధులను సద్వినియోగం చేసు కోవడానికి గ్రామ ప్రజ లంద రూ భగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా సా మాజిక తనిఖీ లో గుర్తించిన అంశాలను డిఆర్పీ పాండురంగ్ గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీ పాండురంగ్, పం చాయతీ సెక్రెటరీ శృతి, ఉప సర్పంచ్ జుగ్నక్ లక్ష్మణ్, టెక్నీకల్ అసిస్టెంట్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మన్న, వార్డు సభ్యులు సిడాం లక్ష్మీ బాయి, పంద్రం మంజుల, పంద్రం దేవుబాయి, ఆత్రం హన్మంతరావు, సిడం జైవంత్ రావు, పంద్రం సీతారాం, పంద్రం దేవురావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**సిరికొండ సర్పంచ్ దత్తాత్రి**



**సిరికొండ, జూన్ 28, (ప్రజా జ్యోతి)**పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి పిలుపునిచ్చారు.పోలియో దినం సందర్భంగా ఆదివారం సిరికొండ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రా రంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దత్తాత్రి మాట్లాడుతూ "ప్రతి 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మహేష్, ఏ ఎన్ ఎం సుశీల, ఆశా వర్కర్ జ్యోతి, 1వ అంగన్వాడి కేంద్రం టీచర్ సుప్రియ, వార్డ్ మెంబర్లు ఇమామ్, సందీప్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు ఇమామ్, మైనార్టీ చైర్మన్ రంజాన్, జెల్ల సతీష్, సంజీవ్, గజానంద్, రషీద్ గ్రామ పెద్దలు, తల్లి దండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# కాంగ్రెస్ మంత్రుల పర్యటనతో మైనార్టీలకు ఒరిగిందేమీ లేదు

మాజీ మంత్రి జోగు రామన్న




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 28, (ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ మంత్రులు, మైనార్టీ చైర్మన్లు ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పర్యటన పూర్తిగా వ్యర్థమైందని, ఎంతో ఆశతో ఎదురుచూసిన మైనార్టీ ప్రజ లను ఈ పర్యటన తీవ్ర అసం తృప్తికి గురిచేసిందని, వారి పర్యటన వల్ల జిల్లా మైనా రిటీ లకు ఒరిగింది ఏమి లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఆదివారం జి ల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రా ధాన్యత ఇచ్చి రాష్ట్రవ్యాప్తం గా 200 మైనార్టీ గురుకులాల ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో బాలురు, బాలికల కో సం నిర్మించిన మైనార్టీ గురు కులాల భవనాలను గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే పూర్తి చే సిందని, ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు, చైర్మన్లు వాటిని ప్రారంభించడం తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. గురుకులాలను ప్రారంభించిన అనంతరం అక్కడి విద్యార్థు లతో మాట్లాడకుండా, విద్యా విధానం పై సమీక్ష చేయకుండా వెళ్లిపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనా ర్టీల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధా న్యత ఇవ్వడంతో అనేక మంది ఇంజినీర్లు, వైద్యులుగా ఎదిగారని తెలిపారు. ఆదిలా బాద్ జిల్లాలో మైనార్టీల అభివృద్ధి కోసం రూ.18 కోట్లుమం జూరు చేసి మసీదులు, గ్రేవ్ యార్డులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. మైనార్టీ స్టడీ సర్కిల్ శిక్షణ కేంద్రం కోసం రూ.4 కో ట్లు, రావాల్సి ఉన్నదన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.14 కోట్లతో మైనార్టీ సంక్షే మ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించకోవడం జరిగింది అన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా మైనార్టీ కు టుంబాలకు ఆర్థిక భరోసా క ల్పించామని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కంటే మంత్రుల పర్యటనల ఖర్చులకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనా ర్టీల అభివృద్ధిపై పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.భవి ష్యత్తులో ఆదిలాబాద్ జిల్లా కు వచ్చే మంత్రుల పర్యటన లు కేవలం ప్రారం భోత్సవాలకు పరిమితం కాకుండా, జిల్లా కు కొత్త అభివృద్ధి ప్రాజెక్టులు, నిధులు తీసుకువచ్చేలా ఉం డాలని ఆయన డిమాండ్ చే శారు. ఈ సమావేశంలో నా యకులు యూనిస్ అక్బానీ, సాజిదొద్దీన్, సలీం పాషా, ఎజాజ్, అసిఫ్, జెమిల్, సూర్య కాంత్,తదితరులు పాల్గొన్నారు.

## పసిపిల్లల ఆరోగ్యానికి ఆ రెండు చుక్కలే శ్రీరామరక్ష



**లక్ష్మణ చాంద, జూన్ 28 (ప్రజా జ్యోతి)**పసిపిల్లల ఆరోగ్యానికి ఆ రెండు చుక్కలే శ్రీరామ రక్షా అని లక్ష్మణ చాంద గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు అన్నారు. ఆదివారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలను ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పక వేయించాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లక్కల వర్ధ రవి, ఏ ఎన్ ఎం భాగ్య రేఖ ఆశా కార్యకర్తలు రత్నమాల, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సావర్ ఖేడలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



**కేరమేరి జూన్ 28 ప్రజా జ్యోతి** కేరమేరి మండలం సావర్ ఖేడ గ్రామపంచాయతీలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కావుడే తులసిరామ్ ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని, గ్రామాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆశా, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సుర్ధపూర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం: పిల్లలకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్



**కేరమేరి జూన్ 28 ప్రజా జ్యోతి** కెరమెరి మండలంలోని సుర్ధపూర్ గ్రామంలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుర్సెంగా రాధాబాయి, ఉప సర్పంచ్ సాగర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి చిన్నారులను గుర్తించి చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధాబాయి మాట్లాడుతూ, పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందు కు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాగర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోచమ్మ కు బోనాలు



**బోథ్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో ఆదివారం సర్పంచ్ కురుమే అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యంలో మహిళలు నల్ల పోచమ్మ కు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అందరిని చల్లంగా చూడాలని, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. బోనాలు అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, మన పూర్వీకుల నుండి వస్తున్న మన ఊరి సంస్కృతి, మన ఆచారాల సమ్మేళనం అని అమ్మవారికి భక్తితో బోనం సమర్పించడం ద్వారా, ఊరిపై అమ్మవారి చల్లని చూపు ఉంటుందని పేర్కొన్నారు, ఊరంతా సుభిక్షంగా, ఆరోగ్యంగా, సిరిసంపదలతో తులతూగుతుందని మనందరి నమ్మకం ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవడం మన ఊరి ఐక్యతను చాటి చెబుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు. బిట్లింగ్ ఉమా. సోలాంకి గిరిజ బాయి,కరిపే శ్రీను,భక్తులు, అరె చిన్న మాధు, రాజేష్ అరె.కాలనీ ప్రజలు రూప రాజు. రాణి. ఇంద్ర. సోలాంకి సంతోష్. సాయి కుమార్. నారాయణ.. పుష్ప. సంజయ్.గిరీష్ గణేష్. పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

కరంజీవాడలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



**కేరమేరి, జూన్ 28 ప్రజా జ్యోతి** కేరమేరి మండ లంలోని కరంజీ వాడ గ్రామంలో ఆదివారం జాతీ య పల్స్ పోలి యో కార్యక్రమా న్ని గ్రామ సర్పంచ్ బాల్వంత్ నాయక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాల్వంత్ నాయక్ మాట్లాడుతూ, జాతీయ టీకాకరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం విజయవంతం చేయాలని కోరారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్ సర్వేలో పాల్గొన్న కట్ట భూమేష్



**బోథ్, జూన్ 28 (ప్రజా జ్యోతి)**బోథ్ మండల కేంద్రంలోని పదవ వార్డు, 258 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన సర్ సర్వే కార్యక్రమంలో కట్ట భూమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ శాంత తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించారు.ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను పరిశీలిస్తూ అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని భూమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ సిబ్బంది, వార్డు ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి



**లక్ష్మణ చాంద, జూన్ 28 (ప్రజా జ్యోతి)**పసిపిల్లల ఆరోగ్యానికి ఆ రెండు చుక్కలే శ్రీరామరక్షా అని చామన పల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ అన్నారు. ఆదివారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. తల్లి దండ్రులు పల్స్ పోలియో చుక్కలను ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పక వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంగారెడ్డి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల లో సమర్థవంతంగా పల్స్ పోలియో నిర్వహణ



**సోనాల, జూన్ 28 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో సోనాల ఉప సర్పంచ్ తల శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి మాట్లాడుతూ... గతంలో చిన్నారులకు ఎన్ని సార్లు పోలియో చుక్కలు వేయించిన, ఈ విడతలో కూడా తప్పకుండా వేయించాలని తెలిపారు. పిల్లలకు సాధారణ జ్వరం లేదా తేలికపాటి జలుబు ఉన్న సరే, ఈ వ్యాక్సిన్ ధైర్యంగా వేయించాలన్నారు. దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండమన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, ఆశ కార్యకర్తలు గంగ, సుప్రజ పాల్గొన్నారు.

# పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష

### ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 28, (ప్రజా జ్యోతి)** పోలియో రహిత జిల్లాగా మా ర్చేందుకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం పట్టణంలోని హ మాలీవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రభుత్వ ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 'పల్స్ పోలియో' పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, పోలియో రహిత జి ల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా నివారించి, రాబోయే తరాలకు అంగవైకల్యం లేని ఆరోగ్యకరమైన భవి ష్యత్తును అందించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వ హిస్తున్నట్లు వెల్లడించారు. 0 నుండి 5 సంవత్సరాల (ఐదేళ్లలోపు) వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యా క్సిన్ వేయించాలని స్పష్టం చే శారు. గతంలో పోలియో చుక్కలు వేయించామనే కారణంతో ఈ విడతను నిర్లక్ష్యం చేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గత రికార్డులు లేదా గతంలో తీసుకున్న టీకాలతో సంబంధం లేకుండా, పల్స్ పోలియో ఆదివారం నాడు నిర్వహించే ప్రతి విడత లోనూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ మళ్లీ చుక్కల మందు వేయించడం శాస్త్రీయంగా ఎంతో అవసరమని వివ రించారు. అపోహలు సందేహాలకు తావు ఇవ్వకుండా, ప్రతి ఒక్క



తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల, ఆరోగ్యకరమైన భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ రోజే పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పద్మవర్ రాకేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సాధన, రిమ్స్ డైరె క్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రోగ్రా మ్ అధికారి శ్రీనివాస్, సుమ లత, కాలనీ వసూలు, చిన్నా రులతో పాటు తల్లిదండ్రులు, ఇతర అధికారులు, వైద్య శా ఖ సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

# జూలై 24లోగా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

**ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**ఖానాపూర్ జూన్ 28 (ప్రజాజ్యోతి )**జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని 29వ వార్డులో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ఓటర్ల వివరాల సేకరణ, సవరణ, అనుసంధాన ప్రక్రియను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు.ప్రజలు ఫారాలను పూర్తిగా పూరించి, 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మ, నానమ్మ తదితర కుటుంబ సభ్యుల వివరాలు ఉన్నాయో లేదో పరిశీలించి, సంబంధిత సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం సంతకం చేసి, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని తెలిపారు. ఒక ప్రతిని బీఎల్ఓ వద్ద ఉంచుకుని, మరో ప్రతిని ఓటర్లు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఓటర్లు తమ వివరాలను బీఎల్ఓలను సంప్రదించడం ద్వారా లేదా ఓటర్ల .ఇ సీఐ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్‌లో "సెర్చ్ బై ఎలక్టరల్ " ఎంపిక ద్వారా సులభంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఓటరి ఓటు భద్రంగా ఉంటుందని, ఫారాలు సమర్పించని వారి వివరాలు మాత్రమే తదుపరి పరిశీలనకు లోబడే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ సమక్షంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్వయంగా తన ఓటు వివరాలను పరిశీలించారు. రీప్రింటెడ్ ఎన్యూమరేషన్ ఫారంలో 2002 ఓటర్ల జాబితా ప్రకారం ఉన్న వివరాలను నమోదు చేసి, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి బీఎల్ఓకు అందజేశారు.ఈ సందర్భంగా జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక ఎన్యూమరేషన్ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఫారాలను సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ రాజు, వార్డు సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు, కాలనీ వాసులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా సొనాల గ్రామం



**సోనాల, జూన్ 28 ( ప్రజాజ్యోతి ):**సొనాల గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్పు చెందే ప్రక్రియలో భాగంగా గ్రామ పంచాయతీలో స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు అందుబాటులో ఉన్నాయి. నేడు ఈ స్టీల్ బ్యాంక్ ను ఓ ప్రైవేట్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.గ్రామస్తులు ఎవరైనా తమ ఇంట్లో కార్యక్రమాలకు ఈ స్టీల్ బ్యాంక్ ను ఉపయోగించాలి అనుకుంటే ముందుగా గ్రామ పంచాయతీ లో సంప్రదించి కొంత అమౌంట్ డిపాజిట్ చేసి దీనిని ఉపయోగించుకోవచ్చని గ్రామపంచాయతీ సిబ్బంది తెలపడం జరిగింది.కాబట్టి ఈ సదుపాయం గ్రామ ప్రజలు ఉపయోగించు కోవాలని తెలిపారు.

## పోలియో రహిత సమాజ ని ర్మాణానికి ప్రతి ఒక్కరు సహక రించాలి

**ఉట్నూర్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**





**ఆదిలాబాద్ బ్యూరో , జూన్ 28, (ప్రజా జ్యోతి)**పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహ కరిం చాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందం అన్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాల యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్ర మాన్ని సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సర్పంచ్ అనిత, అదనపు వైద్యశాఖ అధికారి డా.కుడిమెత మనోహర్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం ప్రాజెక్టు అధికారి మంద మకరందు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణా నికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పల్స్ పోలి యో కార్యక్రమాన్ని విజయవంతం చేయడా నికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ, గ్రామాలు, తండా లు, దూర ప్రాంతాల్లోని చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా రు.ఈ కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, ఆశాకా ర్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

**కేరమెరిలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ సుధాకర్ పాల్గొన్నారు**



**కేరమెరి, జూన్ 28 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జాతీయ పల్స్ పోలియో--2026 కార్యక్రమంలో భాగంగా ఆదివారం కేరమెరి మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. కేరమెరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సుధాకర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డాక్టర్ రియాన్, కేరమెరి గ్రామ సర్పంచ్ ఆనంద్ రావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెంబి లో పల్స్ పోలియో కార్యక్రమం



**ఖానాపూర్( పెంబి) జూన్ 28 ప్రజా జ్యోతి )** పెంబి మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి పోలియో చుక్కలు పిల్లలకు వేసి ప్రారంభించారు భవిష్యత్తులో పిల్లలకు అనారోగ్య బారిన పడకుండా అంగవైకల్యం కలగకుండా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి



**లక్ష్మణ చాంద, జూన్ 28 (ప్రజా జ్యోతి)** పోలియో రహిత సమా జ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వార్డు మెంబర్ అప్కా వనజ సంతోష్ యాదవ్ అన్నారు. ఆదివారం రోజున ఎస్సీ కాలనీలో గ్రంథాలయంలో పల్స్ పోలియో కార్య క్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఐదేళ్లలోపు చిన్నారికి ప్రతి విడతలో పల్స్ పోలియో చుక్కలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్ర లింగన్న, ఏఎన్ఎం యాస్మిన్, ఆశ వర్కర్లు లక్ష్మి, భూదేవి పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలి

**ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ 28( ప్రజాజ్యోతి)** ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రభుత్వాలు భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యాలు మెరుగుపడాలని ఉద్దేశంతో పల్స్ పోలియో చుక్కలు టీకాలు వేస్తున్నారని ఇవి ప్రతి ఒక్క కుటుంబంలోని ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని ఖానాపూర్ శాసనసభ్యులువెద్మ బొజ్జు పటేల్ అన్నారు జాతీయ పల్స్ పోలియో ఆదివారం నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా చంటి పిల్లలకు స్వయంగా పోలియో చుక్కల్ని ఎమ్మెల్యే వేశారు ఇందులో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్ కౌన్సిలర్లు బొప్పారావు సత్యవతి తుడసం ఇందిరా రాజుల సత్యం నిమ్మల రమేష్ నాయకులు గొర్రె గంగాధర్ జమాల్ కురిసి మేష సతీష్ తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో సంపూర్ణంగా పోలియో కార్యక్రమం సద్వినియోగం చేసుకున్న ప్రజలు



**ఖానాపూర్ జూన్ 28 (ప్రజాజ్యోతి )** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని నిర్మల్ ఖానాపూర్, ముధోల్, నియోజకవర్గాలకు చెందిన పట్టణ లతోపాటు మండల కేంద్రం లో, గ్రామ గ్రామాన పల్లె పల్లెల్లో వైద్య శాఖ ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం సంపూర్ణంగా విజయవంత మైంది ఉదయం 8 గంటల నుంచి బస్టాండ్ ప్రాంగణాలతో పాటు ముఖ్య కూడళ్లలో పాఠశాలల్లో ప్రభుత్వ ఆసుపత్రులు ప్రభుత్వ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలు అంగన్వాడి కేంద్రాలలో సైతం పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి సాయంత్రం ఐదు గంటల వరకు జీరో వయసు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు పోలియో రహిత జిల్లాగా చిన్న పిల్లలు అంగవైకల్యాలు కలగకుండా ముందస్తు చర్యలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కేంద్రాలు ప్రతి చోటా వినంచుకోవడంతో కిటకిటలాడాయి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా ఈ కేంద్రాలను నిర్వహించారు ఈ సందర్భంగా పలుచోట్ల నుంచి ప్రయాణాలకు వేరే పట్టణాలకు వెళ్లిన చోట సైతం పల్స్ పోలియో కేంద్రాలను చూసి అక్కడే తమ పిల్లలకు పోలియో చుక్క లు వేయించుకున్నారు ప్రభుత్వం సౌకర్యవంతంగా నెలకొల్పిన పోలింగ్ కేంద్రాల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

## చిలాటిగూడలో పల్స్ పోలియో ప్రారంభం:

**చిన్నారులకు చుక్కలు వేసిన సర్పంచ్ వినోద్**



**ఆసిఫాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని చిలాటిగూడ గ్రామపంచాయతీలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ ఎకోన్ కార్ వినోద్ ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామంలో ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా ఇంటింటి సర్వే చేసి చుక్కలు వేయాలని ఆశా, అంగన్‌వాడీ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ యశోద, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

**కెరమెరిలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం**

**కెరమెరి, జూన్ 28 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం, ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెందోర్ ఆనందరావు ప్రారంభించారు. ఎంపీడీవో అంజాద్ పాషా, ఎస్సై సుధాకర్, ఈజీఎస్ ఏపీవో మల్లయ్యతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనందరావు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. పోలియో నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ రియాన్, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరుకు బ్రహ్మోస్ యూనిట్

**మహబూబ్ నగర్ :** పాలమూరు జిల్లాకు ప్రతిష్ఠాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ రానుందనే ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భేటీలో ఈ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం మిస్సైల్ యూనిట్ ఏర్పాటుకు సానుకూలంగా ఉండడంతో మరోసారి ఆసక్తికరంగా మారింది. ప్రతిపాదిత ప్రాంతంపై త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గతేడాది జూన్ 18న సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు.తెలంగాణ ప్రాంతంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ను విస్తరించాలని సంస్థ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ ? బెంగళూరు మధ్యలో మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో అవసరమైన ప్రభుత్వ స్థలం ఉందని వివరించారు. సీఎం వినతికి స్పందించిన ప్రతినిధులు ఆ తర్వాత మూడురోజుల్లోనే స్థల పరిశీలన చేసి నివేదిక రూపొందించారు.వాస్తవంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర

# సుర్జాపూర్ లో కిమ్స్ రీసర్చ్ సెంటర్,పరవస్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**క్యాంపు ఆర్గనైజర్ ఎనగందుల సాయి కృష్ణ, పాల్గొన్న డిసిపి మధుకర్ స్వామి**



**ఖానాపూర్ జూన్ 28( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ని హై స్కూల్ ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు ను ఆదివారం ఆర్గనైజర్ ఏనగందుల సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ వైద్య పరీక్షలతో పాటు ముఖ్యంగా క్యాన్సర్ స్కానర్ పరీక్షలు నిర్వహించారు ఇందులో వేలాది మంది ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు తీసుకున్నారు స్థానిక సర్పంచ్ వెంకట్రాముల తో పాటు పంచాయతీ పాలవరక వర్గ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు ఇందులో ముఖ్య అతిథిగా డిసిపి మధుకర్ స్వామి డాక్టర్లు మధు నరేందర్ కుమార్ ఎ హెచ్ అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు

# జూలై 24 లోగా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

## ఓటర్ల జాబితా అనుసంధానం పై కలెక్టర్ రాజర్షిషా కీలక ఆదేశాలు





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 28, (ప్రజా జ్యోతి)** పౌరులందరూ బాధ్యతగా జూ లై 24 లోగా తమ వివరాలను నమోదు చేసుకుని ఎస్. ఐ. ఆర్ ప్రక్రియను జిల్లాలో విజ యవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపు ని చ్చారు. ఆదివారం పట్టణం లోని హమాలీవాడ, భాగ్యనగ ర్ కాలనీల్లో ఎస్.ఐ.ఆర్. ప్రక్రి యను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో పర్యటిస్తూ ఓటర్లకు అవగా హన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారంను ఓటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేక సవర ణ కార్యక్రమం జూన్ 25 నుండి ప్రారంభమై జూలై 24 వర కు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ఓ టర్ల వివరాల సేకరణ, సవరణలు, అనుసంధాన ప్రక్రియ ను ముమ్మరంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ చిట్టీలు అందజేసే బూత్ స్థాయి అధి కారులు ప్రతి ఇంటిని సందర్శి స్తారనీ, వారు ప్రతి కుటుంబానికి రెండు జతల ఎన్యూమ రేషన్ ఫారాలను అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ ఫారాల ను సక్రమంగా పూరించి తమ ప్రస్తుత ఓటు వివరాలను 20 02 ఓటర్ల జాబితా తో తమ పేరు లేదా తమ కుటుంబ సభ్యులైన తల్లి, తండ్రి, తాత, నానమ్మ/అమ్మమ్మ తదితరుల వివరాలు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, లింక్ చేయాల్సి ఉంటుందని సూచిం చారు. ఆ వివరాలను ప్రస్తు తం పూరిస్తున్న ఎన్యూమరే షన్ ఫారంలో పొందుపరచాల్సి ఉంటుందనీ, ఆ తర్వాత పూర్తిగా నింపిన ఫారంపై సం తకం చేసి, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను జతపరిచి సంబంధిత బీఎల్ఓకి అందజేయాలన్నారు. ఇందులో ఒక కాపీని బీఎల్ఓ తీసుకుంటారని మరో కాపీని ఓటరు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు వివరాలను తెలుసుకోవడానికి బీఎల్ఓలను సంప్రదించ వచ్చని, లేదా సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు సొంతంగా వెబ్ సైట్ ను సందర్శించి, ఆప్షన్ ద్వారా



తమ సమాచారాన్ని ఉచితంగా తెలుసుకోవచ్చని సూచించారు. 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత ఓటును లింక్ చేయ డం వల్ల ఓటు కట్ అవుతుం దనే ప్రచారంలో ఎలాంటి ని జంలేదని, అటువంటి అపో హాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. ఎన్యూమరేష న్ ఫారం సమర్పించిన ప్రతి ఒక్కరి ఓటు ఖచ్చితంగా భద్రంగా ఉంటుందని, ఈ ఫారాలు ఇవ్వని వారి ఓట్లు మాత్రమే భవిష్యత్తులో తొలగించబడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ ఎన్నికల ఓటర్ల సవరణ ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుని యొక్క ప్రా థమిక బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. కాబట్టి జిల్లాలోని పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించి, జూలై 24 లోగా తమ వివరాలను నమోదు చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్ట ర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బందారి అనూష, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ పద్మావార్ రాకేష్, గంట జీవన్, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, కాలనీ వాసులు, ఇతర అధి కారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన సిరిచెల్మ ఉప సర్పంచ్ అరెస్ట్

**వాట్సాప్ స్టేటస్‌లో రెచ్చగొట్టే వీడియోపోస్టు చేసిన నిందితుడు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్**

**మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలను వెంటనే తొలగించాలి ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె నరేష్ కుమార్**




**ఇచ్చోడ, జూన్ 28, (ప్రజా జ్యోతి)**ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్ మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో ఒక వీడియోను రూపొం దించి తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్టు చేసిన ఘటనలో అతని పై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి నట్లు ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె నరేష్ కుమార్ తెలిపారు. తెలంగాణలోని ఒక జిల్లాలో జరిగిన సంఘటనను వక్రీకరించి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చ గొట్టేందు కు, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ఇలాంటి చ ర్యలకు పాల్పడే వారిపై ఎ లాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. ప్ర జలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, సోషల్ మీ డియాలో వచ్చే ప్రతి సమాచా రం నిజమో కాదో నిర్ధారించు కోకుండా షేర్ చేయవద్దని సూ చించారు. ముఖ్యంగా వాట్సా ప్ గ్రూప్ అడ్మిన్లు తమ గ్రూపుల్లో లేదా స్టేటస్‌లలో మత వి ద్వేషాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వీడియో లు, పోస్టులు, సందేశాలు కని పించిన వెంటనే వాటిని తొలగించడంతో పాటు సంబంధిత వ్యక్తులను హెచ్చరించాలని తెలిపారు. అలాంటి పోస్టుల ను ఉద్దేశపూర్వకంగా కొన సాగించినా, నిర్లక్ష్యం చేసినా అవసరమైతే వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. జిల్లాలో సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు, రెచ్చగొట్టే వీడియోలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా పనిచే స్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.

## పసిపిల్లల ఆరోగ్యానికి ఆ రెండు చుక్కలు శ్రీరామరక్ష



**దిలావర్ పూర్ , జూన్ 28,( ప్రజాజ్యోతి ).**ఈరోజు నిర్మల్ జిల్లా దిలావర్పూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ పరిధిలో పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు..జూన్ 28వ తేదీ ఆదివారం రోజున మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని పోలియో బూత్‌లలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే నిర్వహించి, బూత్‌లో చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లలను గుర్తించి వారికి సిబ్బంది నేరుగా ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తా మనీ సిబ్బంది వివరించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్ల వద్ద కూడా ప్రత్యేక ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పోలియో చుక్కలు వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, జ్వరం, జలుబు, విరేచనాలు ఉన్న పిల్లలకు కూడా నిరభ్యంతరంగా వేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. రెగ్యులర్ ఇమ్యునైజేషన్‌లో భాగంగా ఇప్పటికే పోలియో చుక్కలు తీసుకున్న పిల్లలకు కూడా ఈ అదనపు డోస్ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

## తెలంగాణకు బంపర్ ఆఫర్

## కేంద్ర కేబినెట్‌లోకి ఇద్దరు..ఓ రెడ్డి..ఓ బీసీ..!

**హైదరాబాద్ :** తెలంగాణపై బీజేపీ సీరియస్‌గానే ఉన్నది అధికారం దక్కించుకోవడమే కేంద్రంగా ఏమి చేయాలో అన్నీ చేయడానికి సిద్దపడింది. సేమ్ చంద్రబాబు తరహాలో అవును..చంద్రబాబు కూడా ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసినవారు పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పుడు..ఏటికి ఎదురీదుతున్నప్పుడు, ఎవరితోనైనా చేతులు కలుపుతాడు అంతిమ లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడం.ఇప్పుడు మోడీ, అమిత్ షాల ద్వయం తెలంగాణను తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నది. వ్యూహాలకు మరింతగా పదును పెడుతున్నది. మరో రెండు, మూడు రోజుల్లో కేంద్రం చేపట్టబోయే కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణకు రెండు మంత్రి పదవులు దక్కనున్నాయి.ఒక్కటి ఇస్తే అదే పదివేలు అనుకుంటున్నారంతా అలాంటిది రెండు ఇవ్వాలనే కచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్టుగా ఢిల్లీ పెద్దలు చర్చించుకుంటున్నారు. ఇందులోనూ సామాజిక సమీకరణలకు పెద్దపీట వేయనున్నారు. డీకే అరుణ, ఈటల రాజేందర్‌లకు దాదాపుగా కేబినెట్‌లో బెర్త్ ఖరారైందని తెలుస్తోంది. మొదటి నుంచి వీరిద్దరి పేర్లు ప్రధానంగా చర్చల్లో ఉన్నాయి. కానీ ఇద్దరికీ ఇవ్వడం కష్టమేననే భావన అందరిలో ఉంది.ఇప్పటికే బండి సంజయ్, కిషన్‌రెడ్డిలకు మంత్రి పదవులున్నాయి. మరో ఇద్దరికి ఇవ్వకున్నా,ఈటల రాజేందర్‌కు వస్తుందనే ప్రచారం ఉండే. ఆయన బీఆరెస్ పార్టీని వీడిన తరువాత అమిత్ షా అభయం మేరకే బీజేపీలో చేరారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆయనకు అపార అనుభవం ఉంది. బీసీ ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్‌కు మాస్ లీడర్‌గా మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ వర్గం నుంచి కూడా ఈటల రాజేందర్‌కు బలమైన మద్దతు లభిస్తోంది.ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్‌కు మంత్రి పదవి ఇస్తే పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళ్తాడని, బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం పక్కా అనే సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు చేరవేస్తూనే ఉన్నారు. మోడీ, అమిత్ షాలు కూడా ఈటలకు ప్రామిస్ చేసి ఉన్న నేపథ్యంలో సమయం కోసం చూస్తున్నారు.ఇప్పటికే ఆయన్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని చేయాలనే ఆలోచన చేసింది అధిష్ఠానం. కానీ ఇక్కడ కిషన్‌రెడ్డి అడ్డు తగిలాడు. మధ్యే మార్గంగా రాంచంద్రారావును తీసుకొచ్చి, ఆయనకు అధ్యక్ష పగ్గాలు అందించారు. అప్పట్నుంచి పూర్తిగా డిసాప్పాయింటెడ్‌గానే ఉన్నాడు ఈటల. తన పనేదో తాను చేసుకుంటూ పోతున్నాడు. ఎక్కడా వివాదాలు లేవు. పెద్దగా వార్తల్లో లేడు.తన అనుచరగణాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు. పార్టీలో కూడా క్రియాశీలకంగా కనిపించడం లేదు.ఇక్కడి నేతలపై అలకపాన్పెక్కిన ఈటలకు మంత్రి పదవి ఇవ్వడం మూలంగా ఆయన నాయకత్వానికి, పార్టీకి కూడా బూస్టింగ్ ఇచ్చినట్టవుతుందని భావిస్తోంది అధిష్ఠానం. ఇక డీకే అరుణకు ఇవ్వడం ద్వారా రెడ్డి సామాజికవర్గాన్ని మచ్చిక చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన ఉంది. డీకే అరుణ మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా ఉన్నారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా సేవలందిస్తున్నారు

## ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడుల బాట..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలపై ఈ విద్యా సంవత్సరంలో తల్లిదండ్రుల విశ్వాసం గణనీయంగా పెరిగినట్లు కనిపిస్తోంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులు వెళ్లడం సాధారణంగా కనిపించేది. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా మారింది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం విద్యారంగంలో కొత్త మార్పుకు సంకేతంగా భావిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం లక్షకు పైగా విద్యార్థులు ప్రభుత్వ బడులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ చేరికల పెరుగుదలకు ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రధాన కారణంగా నిలిచాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా 'బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగిందని అభిప్రాయపడుతున్నారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన బోధన గురించి ప్రజలకు వివరించడం కూడా సానుకూల ఫలితాలను ఇచ్చిందని చెబుతున్నారు.అంతేకాకుండా 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేశారు. పిల్లల చదువు, పాఠశాల నిర్వహణ, అవసరమైన వసతులపై నేరుగా అభిప్రాయాలు తెలుసుకోవడం వల్ల పరస్పర నమ్మకం పెరిగింది. ఈ విధానం ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని తీసుకువచ్చిందని అధికారులు భావిస్తున్నారు.ఇక ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజులు కూడా చాలా కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. దీంతో నాణ్యమైన విద్యతో పాటు తక్కువ ఆర్థిక భారం ఉండే ప్రభుత్వ పాఠశాలలను చాలా మంది తల్లిదండ్రులు ఎంచుకుంటున్నారని తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, పరీక్షల్లో మంచి ఫలితాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు కూడా ఈ మార్పుకు కారణమయ్యాయి.ప్రభుత్వం ఉపాధ్యాయులను ప్రోత్సహించే చర్యలు కూడా తీసుకుంది. పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలను విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల ఉపాధ్యాయుల్లో ఉత్సాహం పెరిగిందని విద్యావర్గాలు చెబుతున్నాయి. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి.పాఠశాలల అభివృద్ధి కోసం మరో కీలక నిర్ణయంగా 159 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు. మెరుగైన తరగతి గదులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక బోధనా పద్ధతులతో వీటిని తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.అదే విధంగా లీప్ పాఠశాలల్లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్ విషయాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. తొలి దశలో 175 పాఠశాలల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విద్యార్థులు క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది. నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, సాంకేతికత వినియోగం, ఉపాధ్యాయుల కృషి కలిసి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సానుకూల మార్పులకు దారి తీస్తున్నాయని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు